# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025


## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ముళ్ళపూడి, ఏసుమణి



**దమ్మపేట, సెప్టెంబర్ 11(నినాదం):** మండల పరిధిలోని రాచురిపల్లి గ్రామపంచాయతీ లచ్చాపురం గ్రామంలో కాకాని చిట్టెమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత, కాంగ్రెస్ మండల నాయకులు, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, దిశా కమిటీ సభ్యురాలు ఏసు మణి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట తంగేళ్ల విశ్వనాథ్ కాంగ్రెస్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ.



**మహాదేవపూర్, సెప్టెంబర్ 11 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో కొత్తగా 85రేషన్ కార్డులను అన్నారం మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, మాజీ సర్పంచ్ రమా శేఖర్ రెడ్డి లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్నపుడు ఏ పేద ప్రజలను పట్టించున్న పాపాన పోలేదని. ప్రజా ప్రభుత్వం లోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం లో ఇచ్చిన మాట ప్రకారం ఆడబిడ్డ లకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, అభయహస్తం రేషన్ సన్నబియ్యం కొత్త రేషన్ కార్డులు,మంజూరు చేసి మాట నిలబెట్టుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలులబ్ధి పొందాలంటే రేషన్ కార్డు తప్పని సారిగా ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమం లో రత్న మొండయ్య, శేఖర్ రెడ్డి, కిరణ్, తిరుపతి, నారాయణ. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## అక్రమ వ్యాపారాలను నిషేధించాలి

**- యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి డ్రగ్స్**

**- ఎస్సై కి వినతి పత్రాన్ని అందజేసిన సిపిఐ పార్టీ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**దోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 11(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో అక్రమ నల్లబెల్లం, గంజాయి,అంబర్,గుటక నిషేధిత అక్రమ వ్యాపారాలు కొనసాగుతున్నందున యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మరిపెడ పోలీసులు, ఉన్నతాధికారులు నిఘా ఉంచి అక్రమ వ్యాపారాలను పూర్తిగా నివారించాలని అదే విధంగా యువత యొక్క ఉజ్వల భవిష్యత్తును చెడు వ్యసనాలకు బానిస కాకుండా వారి జీవితాలను మధ్యలోనే ముగింపు పలకకుండా చూడాలన్నారు.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో కొంత మంది వ్యక్తులు ఈ ప్రాంతం వారే కాబట్టి వారిపై ప్రత్యేక నిగా ఉంచి ప్రజల భవిష్యత్తు కోసం మరిపెడ మండల అభివృద్ధి కోసం యువత భవిష్యత్తు కోసం అక్రమ వ్యాపారాలను చేసే వ్యక్తులపై తక్షణమే పీడీ యాక్ట్ నమోదు చేసి భవిష్యత్తులో ఇలాంటి వ్యాపారాలు మరిపెడలో జరగకుండా పూర్తిగా నివారించాలని సిపిఐ మరిపెడ మండల సమితి తరపున పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సెకండ్ ఎస్ఐ కోటేశ్వరరావు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నీలికుర్తి గ్రామ పార్టీ కార్యదర్శి మల్లెపాక యాకన్న,యుగేందర్, బ్రహ్మాచారి ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి


**- సీసీఎఫ్ డా.బి.ప్రభాకర్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విధినిర్వహణలో తమ ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ డా.బి ప్రభాకర్ అన్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఫారెస్ట్ ఆఫీస్‌లో నిర్వహించిన వేడుకల్లో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజస్థాన్‌లోని ఖేజర్లీ గ్రామంలో 1730 సెప్టెంబరు 11న చెట్లను రక్షించడానికి బిష్ణోయ్ సామాజిక వర్గం తమ ప్రాణాలను త్యాగం చేసిందని. వీరి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా సెప్టెంబరు 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం జరుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ఫారెస్ట్ ఆఫీస్‌లో మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఎఫ్ఓ నవీన్‌రెడ్డి, ఎఫ్‌పీఓ అప్పాల కొండతో పాటు జిల్లాలోని ఎఫ్ఆర్వోలు, ఎఫ్‌బీఓలు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువకులకు సీఎం క్షమాపణలు చెప్పాలి

**-బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ డిమాండ్**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం) :** గ్రూపు-1 పోస్టులను అమ్ముకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిరుద్యోగ యువకులకు వెంటనే క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపుమేరకు గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపు వన్ పరీక్షలను మళ్లీ తాజాగా నిర్వహించాలని కోరారు.సర్కార్ కొలువుల కోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్ని అమ్మ నాన్నల కష్టార్జితాన్ని ధరపోసి పోటీ పరీక్షలు రాస్తే తెలంగాణ యువత నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని మండిపడ్డారు.అవకతవకలపై జ్యూడిషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలు ఎవరో తేల్చాలని, ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానంపై ఒక ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఇస్తామన్నా హామీలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు భాగ్యరాజ్, మహిళా నాయకురాలు కవిత నాయక్, లక్ష్మణ్, శివ, సిరివాటి శంకర్, మన్సూర్, రాజేష్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# వీర తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (నినాదం ):** నాటి వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని బిజెపి మతం రంగు పూసి చరిత్రను వక్రీకరిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా సిపిఎం అగ్రనేతులను పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలితారు.. అంబేద్కర్ జగ్జీవన్ రావ్ విగ్రహాలకు, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు భూస్వాములు, పెత్తందారులు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సబ్బండ వర్గాలు కులమతాలకు అతీతంగా పోరాటం సాగించాలని చెప్పారు. ఎంతోమంది ముస్లిం నాయకులు నాయకత్వం వహించి ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. పోరాట చరిత్రను ప్రజలకు వివరించి చైతన్యపరిచేందుకు సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఎర్రజెండనే భవిష్యత్తు ప్రత్యామ్యామని తెలిపారు. దేశ సంపద ప్రజలందరికీ చెందాలని ప్రజలందరూ సమానంగా హక్కులు పొందాలని ఎర్రజెండా పోరాడుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ ఎర్రజెండా వైపు చూస్తున్నాయని, భవిష్యత్తు ఎర్రజెండాకే ఉంటుందన్నారు. ప్రపంచ శాంతి కోసం ఎర్రజెండా పని చేస్తుందని అసమానతలు లేని సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని చెప్పారు. ఐదు సంవత్సరాలు పాటు సాగిన పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చారని 4500 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నాటి సాయితో పోరాటం స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.

నాది అమరవీరుల వారసులుగా భవిష్యత్తు ఉద్యమాలు చేయాలన్నారు. ఈ నెల 17న నల్గొండలో వారోత్సవాల సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా నల్గొండ నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. గ్రామ సీనియర్ నాయకులు వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం నల్గొండ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, బండ శ్రీశైలం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, వినోద్ నాయక్,సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు నాయకులు కృష్ణయ్య, లతీఫ్, చంటి, గోపి, పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గౌతమ బుద్ధ సేవాసమితి యువత

**-ఎస్సై సాయి కిషోర్ రెడ్డి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు**



**దమ్మపేట, సెప్టెంబర్ 11(నినాదం):** ఇద్దరు వృద్ధులు తినడానికి తిండి లేక ఇబ్బంది పడుతున్న క్రమంలో ఆ నిరుపేద కుటుంబాలకు దమ్మపేట గౌతమ బుద్ధ సేవా సమితి యువత అండగా నిలిచారు. మండల పరిధిలోని మల్కారం గ్రామానికి చెందిన తోట పోతమ్మ, తోట కాంతమ్మ అనే ఇద్దరు వృద్ధులు ఆర్థిక ఇబ్బందులతో తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గౌతమ బుద్ధ సేవాసమితి యువత గొప్ప మనసుతో నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యం బస్తాను స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి చేతుల మీదుగా వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ క్రమంలోనే అదే గ్రామానికి చెందిన నిరుపేద అంకిత మల్లికార్జునరావు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు వారి కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు, పండ్లు గౌతమ్ బుద్ధ సేవాసమితి ఆధ్వర్యంలో ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధ సేవాసమితి యువత మాట్లాడుతూ పిలవగానే ఈ కార్యక్రమానికి వచ్చిన ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇట్టి విషయాన్ని మా దృష్టికి తీసుకొచ్చిన నల్లపు సుహాసినికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అజీమ్, పాలడుగుల అబ్బులు, షేక్ జాన్ పాషా, రొయ్యల కుమార్, ఇడ్లీ రాజు, సహస్ర మోటార్స్ రెడ్డి, సోమిరెడ్డి, బ్యాటరీ షాప్ జానీ, సోము తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు వురిమళ్ల సునందకు కీర్తి పురస్కారం



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్11(నినాదం):** ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, ఉత్తమ ఉపాధ్యాయురాలు వురిమళ్ల సునందకు 2024 సంవత్సరానికి గాను తెలుగు యూనివర్శిటీ కీర్తి పురస్కారాన్ని ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేస్తున్న వారికి ఈ పురస్కారాన్ని అందచేస్తారు. వురిమళ్ల సునంద ఉపాధ్యాయురాలిగా పని చేస్తూనే సాహిత్యంలో రాణిస్తున్నారు. కవయిత్రిగా, రచయిత్రిగా, బాలసాహితీవేత్తగా విశేష కృషిగావిస్తున్నారు. తను పని చేసే ప్రతి పాఠశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ సాహిత్యంలో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. ప్రతి ఏటా తన సోదరి వురిమళ్ల పద్మజ పేరుతో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందచేస్తున్నారు. వురిమళ్ల ఫౌండేషన్‌ను 2019లో స్థాపించి లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక నగదు పురస్కారాన్ని అందచేస్తున్నారు. ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై ఇటీవలనే భద్రాద్రి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఇటు ఉపాధ్యాయ రంగంలోనూ, అటు సాహిత్య రంగంలోనూ విశేష కృషి గావిస్తున్న వురిమళ్ల సునందకు తెలుగు పురస్కారం లభించింది. ఈ మేరకు తెలుగు యూనివర్శిటీ ప్రకటించింది. ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే ఉత్సవంలో పురస్కారాన్ని సునంద అందుకోనున్నారు. జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, కవులు, రచయితలు సునందకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే ఎవరూ పట్టించుకోరా?

**-వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉంది**

**-ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం)** వనపర్తి గురించి చెప్పగానే ముందుగా గుర్తుకువచ్చేది పాలిటెక్నిక్ కళాశాల అని..దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభించినటువంటి గొప్ప చరిత్ర పాలిటెక్నిక్ కళాశాలకు ఉందని, అలాంటి పాలిటెక్నిక్ కళాశాల ముందు కళాశాలకు చెందిన బారికేడ్లను ధ్వంసం చేస్తే పట్టించుకునేవారే లేరా? ఎక్కడపోతుంది సమాజమని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. గురువారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ముందు ధ్వంసమైన ప్రభుత్వ ఆస్తిని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.వినాయక చవితికి ముందు పోలీసులు తమ పర్మిషన్ తీసుకొని విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని అనేక వేదికల ద్వారా చెప్పారన్నారు.పాలిటెక్నిక్ కళాశాల ముందు వినాయకుడిని ఏర్పాటు చేశారు. కాని పెద్ద వాహనాలు వస్తే లోపలికి వెళ్లకుండా కళాశాల యాజమాన్యం బారికేడ్ల మాదిరిగా చిన్న చిన్న రాడ్లను ఏర్పాటు చేశారని, వినాయకుడిని ఏర్పాటు చేసిన తర్వాత నిర్వాహకులు అక్కడున్న ఆ రాడ్లను ధ్వంసం చేశారన్నారు.వారికి వినాయకుడిని ఏర్పాటు చేయడానికి పోలీసులు కాని, మున్సిపల్ శాఖ కాని పర్మిషన్ ఇచ్చిందా? ఈరోజు ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే ప్రభుత్వం యంత్రాంగం, పోలీసుశాఖ, మున్సిపల్ శాఖలు చూస్తూ ఎలా ఉన్నాయి? బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు? గతంలో ఓ రైతు గురించి పెబ్బేరులో పోరాటం చేయడానికి వెళ్తే మీ పోలీసులు నాపై కేసు నమోదు చేశారు. మరీ ఇక్కడ ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే మీరేంచేస్తున్నారు? ప్రజాస్వామ్యం ఎటుపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కళాశాల ముందు చెత్త వేయరాదు అని పెద్ద బోర్డు పెట్టారు. ఇక్కడ ప్రభుత్వ ఆస్తి ధ్వంసం అయితే మున్సిపల్ అధికారులు ఎక్కడున్నారు? కమిషనర్ ఏం చేస్తున్నట్లు? ధ్వంసం చేసిన దొంగలకు వత్తాసు పలుకుతున్నరా? వెంటనే దీని కారకులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, తక్షణమే అక్కడ బారికేడ్లను ఏర్పాటు చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ తరపున డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కలిసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాగరాజు, నరేందర్ సాగర్, యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఉపయోగ పడేలా మొబైల్ ఎక్సరే...5 నిమిషాలలో రిపోర్ట్

**మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (నినాదం) :**కార్మికులకు ఉపయోగ పడేలా ఎక్సరే మిషన్ ఉన్నదని శాసనసభ్యులు లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ బహుకరించిన మొబైల్ ఎక్స్ రే ను రైస్ మిల్లర్స్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని బాధలపురం లో ఉన్న బాలాజీ రైస్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మిల్లులో పనిచేస్తున్న 30 మంది కార్మికులకు ఎక్రేలు తీసి వారికి ఐదు నిమిషాలలో రిపోర్టు అందించారు.ఈ మొబైల్ ఎక్స్ రే ఏఐ టెక్నాలజీతో తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, మిల్లర్ ఉపాధ్యక్షులు గంట సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి (బాబి) మాజీ కోశాధికారి రేపాల అంతయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గుడిపాటి శ్రీనివాస్, రేపాల మధుసూదన్, ఆలగడప పిహెచ్సి డా.మోహిద్, ఆశా వర్కర్స్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ సబ్ కలెక్టర్ గా సంవత్సరం పూర్తి చేసుకున్న అమిత్ ను సత్కరించిన పాత్రికేయులు



**మిర్యాలగూడ , సెప్టెంబర్ 11 (నినాదం ):** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తైన సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పాత్రికేయులు చిరు సత్కారం చేశారు. జ్ఞాపికను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చే అందజేశారు, డ్రై ఫ్రూట్ తినిపించి సంతోషం వ్యక్తం చేశారు. సంవత్సర కాలంలో దీర్ఘకాలిక పాత్రికేయుల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు సహకరించడం అభినందనీయమని పాత్రికేయులు అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధిలో ఎమ్మెల్యే ప్రతిపాదించే పనులు వేగంగా చేసేలా సహకరించడం సకాలంలో చేయడం వృత్తి ధర్మాన్ని పాటించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు ఖాజా హామీదుద్దీన్, రంగా శ్రీనివాస్, ఎండి.అస్లాం, ఎండి. అయూబ్, ఖాజా నాజిముద్దీన్, పి.యాదగిరి, కె.నాగాచారి, మందా సైదులు, బొంగరాల మట్టయ్య, గుండా మహేష్, టీ. రాజారాం, వినయ్ లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువులు

**-విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించాలి**


**- మున్సిపల్ కమిషనర్ రమాదేవి**



**కోదాడ, సెప్టెంబర్ 11(నినాదం):** తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువులు అని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం (బి)లో వసతి గృహ సంక్షేమ అధికారి సిహెచ్ పద్మ అధ్యక్షతన నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు సమాజ రూపకర్తలు అని ఉత్తమ సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ఎనలేనిది అన్నారు. ప్రతి విద్యార్థి లో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దానిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వసతి గృహాల్లో ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తున్నదని విద్యార్థులు వాటిని సద్వినం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు తరచూ పేరెంట్స్ మీటింగ్ కు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో వసతి గృహ సంక్షేమ అధికారి సిహెచ్ పద్మ, మున్సిపల్ డిఈ సాయి లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు సుశీల భాయి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ముల్కనూర్ వైద్య అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 (నినాదం):** వాతావరణ మార్పుల వలన వచ్చే విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో గల ముల్కనూర్ బీసీ కాలనీలో, ఎస్సీ బాలుర హాస్టల్లో డాక్టర్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి జ్వరము తో బాధపడుతున్న వారికి డెంగ్యూ, మలేరియా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించడం జరిగింది. జ్వరం వచ్చిన వెంటనే తగు వైద్య పరీక్షలు చేయించుకొని సరైన వైద్యం తీసుకోవాలని అన్నారు. అనంతరం వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. స్వచ్ఛమైన తాగునీటిని తీసుకోవాలని అన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
12 సెప్టెంబర్
2025


# బాధితుల పట్ల గౌరవంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**జోగులాంబ జోన్-7 డిఐజి**
**ఎల్.ఎస్.చౌహాన్**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11(నినాదం) :** బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం వనపర్తి పోలీసు కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి కార్యాలయం పరిసరాలను పరిశీలించారు. ముందుగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ డిఐజి కి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ విభాగాలు అయిన ఎస్బీ, డీసీఆర్బీ రికార్డులను, ఎ-సెక్షన్, బి-సెక్షన్ విభాగాల రికార్డులను, హెడ్ క్వార్టర్స్ కు సంభందించిన ప్లాటూన్ రికార్డ్స్, అడ్మిన్ స్టోరీ రికార్డ్స్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ (ఆయుధాల) రికార్డ్స్ లను, ఎంటీ సెక్షన్ రికార్డ్స్, హోం గార్డ్స్ రిజిష్టర్, డాగ్ స్క్వాడ్ రికార్డు రిజిస్టర్ల లను పరిశీలించి బరికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు.

ఈ సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో విభాగాల సిబ్బంది పని తీరును జిల్లా ఎస్పీ డిఐజి కి వివరించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సర్వీస్ కు సంబందించి వచ్చే విన్నపాల ఉన్నతాధికారుల ఆదేశాలపై ఎప్పటికపుడు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా పోలీసుస్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించే దిశగా సిబ్బందిని కేటాయించి పరిష్కరించాలని సూచించారు. విపిఓ విధానాన్ని తప్పకుండా అమలు చేయాలని, వారంలో రెండుసార్లు గ్రామాలను సందర్శిస్తూ గ్రామాలలో జరుగు అసాంఘిక కార్యకలాపాల పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. గ్రామీణ, మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సాయంత్రం సమయాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. పోలీసుస్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని సూచించారు. జాతీయలోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీ కుదురుచుకుంటున్న వారిని సంప్రదించి న్యాయబద్ధంగా రాజీ కుదుర్చాలని సూచించారు. పోలీస్టేషన్ రికార్డులను 5 ఎస్ విధానాన్ని అమలు చేసి ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాలను అరికట్టే దిశగా సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలపై డిఐజి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయ ఏఓ సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి సీఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, సిసిఎస్ సీఐ రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



# కేబుల్ వైర్లు తొలగించిన విద్యుత్ సిబ్బంది

**నిలిచిపోయిన టీవీ, ఇంటర్నెట్ ప్రసారాలు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం) :** గాజులరామారంలో విద్యుత్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఇంటర్నెట్, కేబుల్ టీవీ వైర్లను తొలగిస్తుండగా కొంతమంది ఆపరేటర్లు ఇది భావ్యం కాదు మేము కొత్తగా ఫ్రెష్ గా చేసుకున్న కేబుల్ ని దయచేసి తొలగించవద్దని డిపెండెంట్ డిపార్ట్మెంట్ వారిని కోరారు. విద్యుత్ సిబ్బంది విధులకు కేబుల్ ఆపరేటర్లు ఆటంకం కలిగిస్తున్నారని విద్యుత్ సిబ్బంది జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యుత్ సిబ్బంది చేసిన ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు వచ్చి విద్యుత్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తున్న కేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్స్ ను తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లో పెట్టారు. ఇది రేవంత్ రెడ్డి సర్కార్ కి మంచి పని కాదు మేము గత 30 సంవత్సరాలుగా ఈ వ్యాపారం చేసుకుంటున్నాము కొన్ని లక్షల మంది దీనిపై ఆధారపడి బతుకుతున్నారని టీవీ కేబుల్ ఆపరేటర్లు ఇంటర్నెట్ ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. జియో కు, ఎయిర్టెల్ కి మినహాయింపు ఇచ్చి మిగతా వారిని కేబుల్ కట్ చేయడంలో ప్రభుత్వ ఉద్దేశం ఏంటి అని కేబుల్ ఆపరేటర్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేబుల్స్ ను అర్ధాంతరంగా తొలగించడంతో వర్క్ ఫ్రమ్ ఓం చేసుకుంటే వారికి ఇబ్బందికరంగా ఉంటుంది. కొన్నివేల టీవీలు మూగబోతు న్నాయి. ఇంటర్నెట్ సౌకర్యం లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి మమ్మల్ని చర్చలకు పిలిచి పరిష్కారం చూపించా లని కేబుల్ ఆపరేటర్లు కోరారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి


**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**డిసెంబర్ చివరి నాటికి అంగన్వాడీ కేంద్రాలు, జిపి బిల్డింగ్స్ పూర్తి**
**సాచురేషన్ పద్ధతిలో అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన**
**జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షంచిన కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్11(నినాదం) :** జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులువేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్,పంచాయతీ రాజ్ , ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ట్రైబల్ వెల్ఫేర్, మున్సిపాలిటీ, వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులపై క్షేత్ర స్థాయిలో చిన్న, చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లాకు మంజూరైన 41 అంగన్వాడీ కేంద్రాల్లో 40, 101 గ్రామ పంచాయతీ భవనాల్లో 70 నిర్మాణంలో ఉన్నాయని, 30 జిపి బిల్డింగ్స్, 1 అంగన్వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయిందని, పెండింగ్ పనులు వేగవంతం చేస్తూ డిసెంబర్ చివరి నాటికి జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 11 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లలో 5 పూర్తి చేశామని, 4 నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని, ఫైల్ క్లియర్ చేసి త్వరగా టెండర్లు పిలవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న 940 అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌళిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్. ద్వారా సాచురేషన్ పద్ధతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలంలో మంజూరైన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అక్కడ విద్యుత్ స్తంభాలు, లైన్స్ తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, మధిర, పాలేరు మొదలగు ప్రాంతాలలో వర్కింగ్ ఉమెన్ హస్టల్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఖమ్మం నగరం పరిధిలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పోరేషన్ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో చాలా కాలం నుంచి పనులు గ్రౌండ్ కాకుండా ఉన్న వాటిని రద్దు చేయాలని అన్నారు. ఆర్ అండ్ బి శాఖ పెండింగ్ పనులపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ అభివృద్ధి పనులపై అసిస్టెంట్ ఇంజనీర్లతో రెగ్యులర్ గా సమీక్ష నిర్వహించాలని, పనులు వేగవంతంగా జరిగితే సంబంధిత మంత్రులను సంప్రదించి బిల్లుల చెల్లింపులు పూర్తి అయ్యేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. 50 సబ్ సెంటర్ పనుల్లో 38 పూర్తి చేశామని, వచ్చే నెల రోజుల వ్యవధిలో పెండింగ్ 12 సబ్ సెంటర్ పనులు పూర్తి చేసి వైద్య శాఖకు అప్పగించాలని అన్నారు. సిడిపి, ఎస్.డి.ఎఫ్, ఎంపి ల్యాడ్స్ క్రింద గతంలో మంజూరు చేసి గ్రౌండ్ కాని పనులను రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 80 శాతం పూర్తయిన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టి త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనుల బిల్లులు సమర్పించే సమయంలో ఇసుక చలాన్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఎం.ఐ.డి.సి. క్రింద చేపట్టిన ఖమ్మం జనరల్ ఆసుపత్రి టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. క్రింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. టేకులపల్లి డైట్ కాలేజీ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయని, వీటికి అవసరమైన సవరణ అంచనా ఆమోదింపచేసుకొని మార్చి 2026 నాటికి పనులు పూర్తి కావాలని అన్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి అక్టోబర్ తర్వాత చెక్ డ్యాం పనులు ప్రారంభించాలని అన్నారు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ సర్వే త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సంబంధించి జీపి బిల్డింగ్స్ భూ సమస్య ఉన్నట్లయితే అక్కడ రద్దు చేసి మరో చోట ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రఘునాథ పాలెం మండలంలో చేపట్టిన ఎస్టి హస్టల్ 90 శాతం పూర్తయిందని, వీటి పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డీవో సన్యాసయ్య, డిడబ్ల్యుఓ రాంగోపాల్ రెడ్డి, ఎస్ఇలు యాకోబు, వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., ఇరిగేషన్, మునిసిపల్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సూరారం నార్త్ సిటీ పాఠశాల విద్యార్థుల సైకిళ్ల చోరీ

**సూరారం పోలీసులకు ఫిర్యాదు చేసిన నార్త్ సిటీ పాఠశాల యాజమాన్యం**
**పాఠశాల యాజమాన్యం ఫిర్యాదుతో దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం పి.యస్ పరిధి నార్త్ సిటీ స్కూల్ విద్యార్థులు పార్క్ చేసిన సైకిల్లు చోరీకి గురి అవుతు న్నాయి. సూరారం నార్త్ సిటి స్కూల్ ఆవరణలో విద్యార్థులు పార్క్ చేసిన స్థలం నుండి దొంగతనం చేస్తున్న వ్యక్తి సి.సి ఫుటేజ్ లో నమోదైన దొంగతనం చేస్తున్న దృశ్యాల ఆధారంగా నార్త్ సిటీ పాఠశాల యాజమాన్యం సూరారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్కూల్ పిల్లల సైకిల్స్ ను దొంగతనం చేస్తున్న నిందితుడు గత రెండు నెలలుగా 5 సైకిల్స్ దొంగతనం చేస్తున్నాడు. ప్రవేట్ స్కూల్ విద్యార్థులు పార్క్ చేసిన సైకిల్ లను టార్గెట్ చేసిన దొంగ సిసి కెమెరాలు ఉన్నా నిర్భయంగా దొంగతనం చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. నార్త్ సిటీ పాఠశాల యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని సి.సి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని సూరారం పోలీసులు తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధే లక్ష్యం : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** పేదల ప్రజల సంక్షేమంతో పాటు నగర అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు సహకారంతో ప్రజాప్రభుత్వ పాలనతో ముందుకు సాగుతున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మాదాపూర్ డివిజన్ పరిధిలో రూ 9.60 తో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తోకలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీపడే ప్రసక్తి లేదు

**పిఎసి చైర్మన్**
**ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీపడే ప్రసక్తి లేదని, దానికోసం ఎన్ని నిధులు కేటాయించడానికి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని మంజీర పైప్ లైన్ రోడ్డు, హఫీజ్పెట్ ఫ్లై ఓవర్ నుండి హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి రిజర్వాయర్ వరకు, జనప్రియ నగర్ కాలనీలలో రూ. 9 కోట్ల 67 లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులు, బీటీ రోడ్ల నిర్మాణం పనులు, ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యాంకు మేనేజర్ కు సన్మానం



**మహాముత్తారం సెప్టెంబర్ 11 (నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో ఇటీవల మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన మధు కి గురువారం బిజెపి నాయకులు సన్మానించారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి యూత్ నాయకులు అజ్మీరా నవీన్ నాయక్, గుగులోత్ వంశీ నాయక్ పాల్గొనారు.

# కడ్తాల్ మండలం ఉమ్మడి మైసిగండి లోను పలు గ్రామపంచాయతీ ఎల్ హెచ్ పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

**ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో అధ్యక్ష, ఉపాధ్యక్షు, కార్యవర్గ సభ్యుల నియామకం**
**త్వరలోనే అన్ని గ్రామ, మండల కమిటీల నియామకం**
**తాలుక స్థాయి కమిటీ నియామకం నియామకం చేసుకొని 20వేల మంది బంజారాలతో భారీ బహిరంగ సభ**



**మహేశ్వరం సెప్టెంబర్ 11 (నినాదం) :** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఉమ్మడి మైసిగండి పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీలలో ఎల్ హెచ్ పిఎస్ గ్రామ కమిటీ నియామక ప్రక్రియ జరిగింది. మండల స్థాయి బంజారా నాయకులతోసహా ఈ కమిటీ లో ని పాల్గొన్నారు. ఈ కమిటీలో మైసిగండి గ్రామపంచాయతీ నుండి ఎల్ హెచ్ పిఎస్ గ్రామ అధ్యక్షుడిగా రామావత్ ప్రవీణ్ కుమార్ నాయక్, గానుమర్ల తండా గ్రామపంచాయతీ నుండి జర్పుల కిషన్ నాయక్, పెద్దవేములోని బాయి తండా నుండి కొర్ర శ్రీను నాయక్, గడ్డమీది తండా నుండి సభావట్ శ్రీను నాయక్ ఎన్నికయ్యారు. వారితోపాటు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ కమిటీల ఎన్నికల తర్వాత మండల స్థాయి కమిటీలు ఎన్నిక చేసుకొని తర్వాత తాలూకా స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకొని తాలూకా స్థాయిలో 20000 మంది బంజారాలతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సభకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు రానున్నారని తెలిపారు బంజారా బిడ్డలు ఎవరికంటే తక్కువ కాదని బంజారాలను చిన్నచూపు చూస్తున్న కొంతమందికి రాబోయే స్థానిక ఎన్నికల్లో బంజారాల సత్తా చూపిస్తామని తెలిపారు అదేవిధంగా అంచలంచలుగా ఎదుగుతున్న నన్ను కొంతమంది కంకణం కట్టుకొని దుష్ప్రచారం చేస్తూ అనగదొక్కాలని చూస్తున్నా వ్యక్తికి ఏ పార్టీ వారైనా సరే ఓడగొట్టి తీరుతామని హెచ్చరించారు రాబోవు కాలంలో భవిష్యత్తు తరాలు బహుజన వాదానిదేనని తెలిపారు రాబోవు కాలంలో బంజారా సోదరులు ఏక తాటిపై వచ్చి బంజారాల కోసం పార్టీలకు అతీతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు తాలుకలో 35% బంజారా బిడ్డల ఓట్లు ఉన్నాయని బంజారా బిడ్డలు ఎవరికి అనుకుంటే వాళ్లే ఎమ్మెల్యేలు అవుతారని సూచించారు కావున మనం కలిసికట్టుగా పని చేయాలని బంజారా సోదరులకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ తాలూకా అధ్యక్షుడు రాథోడ్ శ్రీను మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ శ్వేతా భూనాథ్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఉప సర్పంచ్ శారద పాండు రమణ నాయక్ నాయకులు శ్రీను లక్ష్మణ్ నాయక్ సోమ్లా నాయక్ భీమ నాయక్ మోతిలాల్ రాజు రాజశేఖర్ జగన్ తేజు హరి నాగేష్ బన్సీలాల్ రమేష్ గణేష్ సరియా రవి దత్తు మల్లేష్ శ్రీకాంత్ రాజేష్ నరేష్ గోపాల్ నాయకులు పాల్గొన్నారు

# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అందుకు అనుగుణంగానే ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలో రూ. 9.67 వ్యయంతో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రులు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని అన్నారు. తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తూ, నిరంతరం ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025


## బెంగళూరులో జరిగే రిజియన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనున్న స్పీకర్



**వికారాబాద్, సెప్టెంబర్ 11(నినాదం ):**
11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సి పి ఏ ) ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి గురువారం శంషాబాద్ విమానాశ్రయం నుండి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన పరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు. బయలు దేరి వెళ్ళారు.

## భూ భారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలి

### -కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం)** భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ తో కలిసి తహసీల్దార్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇవే కాకుండా భూ భారతి సాధారణ దరఖాస్తులపై కూడా దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 12, 2020 నుండి నవంబర్10, 2020 వరకు వచ్చిన సాదా బైనామాలను మాత్రమే నిబంధనల ప్రకారం రెగ్యులరైస్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా భూభారతి నిబంధనలను అమలు చేయాలని సూచించారు.తహసీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ లు ఆలస్యం అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు బాధ్యతగా వ్యవహరించి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్లు సునీత, మదన్ తహసిల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మొహమ్మద్ ప్రవక్త జన్మదినం..శాంతి ర్యాలీ



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):**
మొహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని సిద్దిపేట తహరీకే తహఫూజ్ సున్నియత్ జామాత్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ముఫ్తి కరీముద్దీన్ పటేల్ తెలిపారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ సభ్యులతో కలిసి మాట్లాడారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా మెహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని అత్యంత భక్తి శ్రద్దాలతో నిర్వహించమన్నారు. ప్రవక్త ప్రవచనాలు ప్రజలకు చేరాలనే ఉద్దేశ్యం తో ఈ నెల 12 న శుక్రవారం సిద్దిపేట కేంద్రం లోని బస్ స్టాండ్ వద్ద ఉన్న మస్జీద్ ఏ ఫిర్దోస్ నుండి మధ్యాహ్నం శుక్రవారం నమాజ్ తర్వాత ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు.మెదక్ రోడ్డు మీదుగా మస్జీద్ ఏ సుఫియా వరకు శాంతి ర్యాలీ ఉంటుందన్నారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు శాంతి ర్యాలీ లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో సభ్యులు ముఫ్తీ మిర్జా అసిఫ్ బేగ్, హాఫిజ్ అబ్దుల్ వహబ్,హాఫిజ్ అజీమ్ ఉల్లాహ్ ఖురేషి,హాఫిజ్ సయ్యద్ షోయబ్ పాల్గొన్నారు.

## బీసీవై పార్టీలో చేరిన చక్రధర్ గౌడ్




**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** బీసీవై పార్టీ తెలంగాణ కార్యాలయంలో గురువారం బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ సమక్షంలో బీసీవై పార్టీలో చేరారు ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్. బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ చక్రధర్ గౌడ్ కి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు

## విద్యార్థులకు అవగాహన సదస్సు




**మల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం) :**
సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మల్లాపూర్ ప్రభుత్వ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంలకు సమాచారం అందించాలని అన్నారు. మల్లాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం సైబర్ నేరాలు, షీటీంలపై పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం గా ఉండాలని కోరారు. విద్యార్థినిలు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడవద్దని కోరారు. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యను బోధించిన కలెక్టర్

**-ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి**

**-విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి**





**మల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం) :**
గిరిజన బాలికల (మినీ గురుకుల) పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ ఆరా తీశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతుందా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి రాజ్ కుమార్, తహసీల్దార్ రమేష్ గౌడ్, ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సతీష్ యాదవ్‌కు పలువురు సన్మానం





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం)** సమాజ సేవలో ప్రజల హృదయాలలో ఒక స్థానం సంపాదించుకున్న అఖిలపక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ డాక్టర్ సతీష్ యాదవ్ ను పలువురు సన్మానించారు. సతీష్ యాదవ్ కు డాక్టరేట్, గిడుగు రామ్మూర్తి అవార్డులు వచ్చిన సందర్భంగా గురువారం కొత్తకోటలో మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్, మాజీ ఎంపిపి గుంత మౌనిక, మాజీ ఎంపీటీసీ సత్యం యాదవ్, మాజీ కౌన్సిలర్లు ఖాజా మైనోద్దీన్, రాములు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.పెబ్బేరు మాజీ జెడ్పిటీసి కర్రెస్వామి, వనపర్తి మాజీ జెడ్పిటిసి ధర్మ నాయక్ మిత్రులతో కలిసి సతీష్ యాదవ్ నివాసంలో సన్మానించారు.పిసిసి డెలిగేట్ శంకర్ ప్రసాద్, రాష్ట్ర మాజీ డైరెక్టర్ తిరుమల మహేష్ తమ మిత్రులతో కలిసి సన్మానం చేశారు. డాక్టర్ సతీష్ యాదవ్ కు డాక్టరేట్, గిడుగు రామ్మూర్తి అవార్డులు పొందిన తర్వాత పలువురు సన్మానాలు చేస్తున్నారని, సతీష్ యాదవ్ ప్రజల కోసం నిరంతరం పోరాటం చేయాలని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజలకు మున్ముందు మరింత సేవ చేస్తానని చెప్పారు

## ఆహారంతోనే ఆరోగ్యం..జ్ఞాపక శక్తి





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం)** ఆహారమే అన్నింటికి మూలమని, దాంతోనే ఆరోగ్యం మానసిక ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పని చేస్తుందని ధ్యాన వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మోడాల చంద్రశేఖర్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, చదివే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టం, ఏకాగ్రత, చదువడం వినడం, పరిశీలన, అవగాహన, పునః పరిశీలన, నిర్ధారణ, నిర్ణయం, భద్రపరచడం, జ్ఞాపక శక్తి సూత్రాన్ని అభ్యాస, ప్రయోగపూర్వక పద్ధతిలో వివరించారు.మన మెదడులో షార్ట్ టర్మ్ మెమోరి, లాంగ్ టర్మ్ మెమోరీలు కనిపించని రూపంలో ఉంటాయని,ఆ మేరకు ఒక విషయాన్ని మనం ఎంతమేరకు చిదివి, విని, చెప్పిన సూత్రాన్ని ఆచరిస్తామో అంతమేరకు ఆ విషయాన్ని భద్రపరుచు కుంటుందని ఆయన అన్నారు. వాటితో పాటు అన్ని పనుల సక్రమ నిర్వహణకు సమతుల పౌష్టిక శాఖాహారాన్ని తినాలని, ధ్యాన జీవన విధానం, నీతి, నిజాయితీ విలువల నియమాలను ఆచరిస్తూ. యోగాతో మనసును, ఆసనాలతో శరీరాన్ని ఉత్తేజం చేసుకుని, చురుకుదనంతో పని చేయించాలని అప్పుడే చదివిన, విన్న విషయాలను మళ్ళీ ఎప్పుడు కావాలంటే అప్పుడు గుర్తు చేసుకోని మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన సేవలను అభినందిస్తూ జీహెచ్ ఎం రంగస్వామి, ఉపాధ్యాయులు ధర్మరాజు, రాందేవ్ రెడ్డి, పీడీ సురేందర్ రెడ్డి, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు

### త్రిబుల్ ఆర్ రోడ్ లో కోల్పోతున్న వ్యవసాయ రైతులకు

## నష్టపరిహారం ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి



**మునుగోడు సెప్టెంబర్ 11 (నినాదం)** మునుగోడు నియోజకవర్గం.మర్రిగూడ మండల పరిధిలోని భూమిని కోల్పోయిన వ్యవసాయ రైతులకు కోటి రూపాయలు చొప్పున చెల్లించి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్రిబుల్ ఆర్ రోడ్ వేస్తే భూమికి భూమి ఇవ్వాలని ఓపెన్ వాల్యుయేషన్ భూమి మీద నాలుగు రెట్లు పెంచి రైతులకు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతులకు తెలవకుండా అలైన్ మెంట్ రూపొందించిన అలైన్ మెంట్ రద్దు చేయాలని దామర భీమనపల్లి, సరంపేట వట్టిపల్లి ,బట్లపల్లి , రైతులకు ఆమోదం లేకుండా అలైన్ మెంట్ రూపొందించడం సరియైనది కాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన పుప్పాల యాదయ్య, మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చిన్న, గునుగంటి శ్రీరాములు, కాసర్ల అంజయ్య, దేవరకొండ సత్తయ్య, వీరమల్ల మల్లేష్, సత్యనారాయణ రెడ్డి, వరికుప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన



**దమ్మపేట, సెప్టెంబర్ 11(నినాదం):** అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలంలో పలు గ్రామాలలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పలువురికి ప్రభుత్వం ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందించారు. ఈ క్రమంలో బచ్చువారిగూడెం గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఊట్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై మరణించిన కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి రూ.13 కోట్ల 81 లక్షలతో మండల వ్యాప్తంగా నిర్మించనున్న బీటీ రోడ్ల పనుల వివరాలు తెలియజేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో గల పసుపులేటి నాగేశ్వరమ్మ అత్యవసర సర్జరీ నిమిత్తం 1,50,000 రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. నారంవారిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.4 లక్షల వ్యయంతో నిర్మించనున్న టాయిలెట్లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అచ్యుతాపురం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ గోడకు కూడా శంకుస్థాపన చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని, నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**మల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం) :**
పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. మల్లాపూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం. మల్లాపూర్ మండలం లోని చిట్టాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారంతో గురువారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు పేకాట రాయుళ్లు ధర్మపురి ఆనంద్, పిట్టల శ్రీనివాస్, స్వామి (కోరుట్ల) తో పాటు రూ.34,940 నగదు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం మల్లాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## 15వ తారీకు నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



**పాలేరు సెప్టెంబర్.11( నినాదం)** నేలకొండపల్లి మండలం లో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి, విహెచ్ పి ఎస్. హెచ్ పి ఎస్,మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహశిల్దార్ కార్యాలయం ముట్టడిని ఈరోజు నేలకొండపల్లి మండల కేంద్రంలోని అత్యవసర సమావేశం నిర్వహించడం ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 6.గ్యారంటీల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచుతాను అని బహిరంగంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు వృద్ధులకు వితంతువులు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు చేనేత కార్మికులకు సమస్త పింఛన్దారులకు పెన్షన్ పెంచుతా అని 55 లక్షల మంది పింఛన్దారులతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా కూడా పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మన నాయకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తాడోపేడు సోమవారం15వ తారీకు జరగబోయే తహశీల్దార్ కార్యాలయం ముట్టడిలో ప్రతి ఒక్క పెన్షన్ దారులు భాగస్వాములు కావాలని కోరడం జరిగింది.ఎమ్మార్ పి ఎస్ సీనియర్ నాయకులు పొట్ట పింజర బాలస్వామి మాదిగఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తోళ్ళ వెంకన్న మాదిగఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయబారపు గురవయ్య మాదిగ మండల నాయకులు చారి శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు మారేపల్లి రామదాసు మాదిగఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండెపొంగు శ్రీకాంత్ మాదిగ కుక్కల లక్ష్మి మాదిగ పాల్గొన్నారు.

## అనాసాగరం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### -బిసిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



**పాలేరు సెప్టెంబర్ 11( నినాదం)**
నేలకొండపల్లి మండలం అనాసాగరం రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వర రావు ఆరోపించారు. అనాసాగ రం పమ్మి రహదారి శిథిలా వ్యవస్థలో ఉన్న వంతెనను పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన అనాసాగరం నుండి పమ్మి రోడ్డును సందర్శించి ప్రభుత్వము వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని రైతులు నిత్యం రాకపోకలు సాగించే రహదారి వంతెన మరమతులపైన ప్రభుత్వము నిర్లక్ష్యం వ్యవహరించడం తగదు అన్నారు.అలాగే రైతులకు అవసరమైన యూరియాను వెంటనే పంపిణీ చేయాలని రైతుల బోనస్ ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని అకాల వర్షాలకు నష్టపోయిన పత్తి రైతులను ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలని రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదన్నారు.లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు